# అసాల్ట్ ఆన్ షాడో




మధుబాబు

# ఎసాల్ట్ ఆన్ షాడో

(షాడో స్పై ఎడ్వెంచర్)

రచన

మధుబాబు

*ASSAULT ON SHADOW*

By

**MADHU BAABU**

తృతీయ ముద్రణ : సెప్టెంబర్ - 2007

అన్ని హక్కులు ప్రకాశకులవి.

(C) M.B. PUBLICATIONS

**ఇందులోని పాత్రలు, సన్నివేశాలు, సంఘటనలు కేవలం కల్పితాలు. ఎవరినీ వుద్దేశించి వ్రాసినవి కావు.**

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# ఎసాల్ట్ ఆన్ షాడో

ముఖానికి పట్టిన చెమటను షర్టు భుజానికి తుడుచుకుంటూ చుట్టూ చూశాడు విట్టోరియో.

విపరీతమైన రష్‌తో నిండి వుంది అల్జీర్స్ పట్టణంలోని బినామీ బజారు. అటూ, ఇటూ తిరిగే పౌరులతో, ఫుట్‌పాత్ దుకాణాల ముందు గుమికూడి వున్న టూరిస్టులతో కాలు పెట్టటానికి కూడా వీలుకానంత సందడిగా వుంది.

ఏనుగు దంతాలతో తయారు చేయబడిన వస్తువులు డిస్పోజ్ చేసే ఒక దుకాణాన్ని ఎంచుకున్నాడు విట్టోరియో. అక్కడ నిలుచున్న టూరిస్టులను జాగ్రత్తగా గమనిస్తూ నాలుగు అడుగులు ముందుకు వేశాడు.

ఐదో అడుగు సగం కూడా వేయక ముందే చెలరేగిందక్కడ పెద్ద గందరగోళం.

"మైగాడ్! నా పర్స్... నా పర్స్ పోయింది... నా పర్సును ఎవరో కొట్టేశారు... పోలీస్... పోలీస్... పోలీసుల్ని పిలవండి..." గొంతు చించుకొని అరుస్తూ దుకాణం ముందు నుంచి యువతలకి పరిగెత్తుకు వచ్చిందో లేడీ టూరిస్ట్.

ముందుకు పడబోతున్న పాదాన్ని అర్జంటుగా వెనక్కి లాక్కుని పరుగులాంటి నడకతో అక్కడ నుంచి దూరంగా వెళ్ళిపోయాడు విట్టోరియో. టూరిస్ట్ అరుపులకు ఎలర్ట్ అయిపోయింది బజారు. ఒక మూలగా వున్న టీ దుకాణంలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్న పోలీస్ కానిస్టేబుల్స్ కొందరు రంగంలోకి దిగి మాయమైపోయిన పర్సు కోసం గాలింపు ప్రారంభించారు .

ఆ గొడవ సద్దుమణగకుండా తను ఆ ప్రదేశంలోకి అడుగు పెడితే మక్కెలు విరిగిపోతాయని విట్టోరియోకి బాగా తెలుసు. చేతికి అందినట్లే అంది జారిపోయిన చక్కటి అవకాశాన్ని తలచుకొని దిగులుపడుతూ ఒక కార్నర్‌లో వున్న సిమెంట్ బెంచీ మీద కూలబడ్డాడతను.

"హల్లో మైడియర్ విట్టోరియో!" అంటూ అతన్ని పలకరించాడు అప్పుడే అటుగా వచ్చిన స్నేహితుడు ఒకతను.

"ముఖం అలా ముడుచుకు పోయిందేమిటి బ్రదరూ? బోణీ కాలేదా ఇంతవరకూ??" అని పెద్దగా నవ్వాడు. అంతటితో ఆగకుండా వీపు మీద బలంగా ఒక చరుపు చరిచి అవతలికి వెళ్ళిపోయాడు.

అతని వెనుకే పరిగెత్తి ముక్కు ముఖం ఏకం చేద్దామనే కోరికను బలవంతంగా అదుముకొని కూర్చున్న చోటునే వుండి పోయాడు విట్టోరియో.

ఆ స్నేహితుడి మాటల్లో అసత్యం ఏమీ లేదు. ఆ రోజు ఉదయం లేచిన దగ్గిర్నించీ శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తూనే వున్నాడు తను. ప్రయత్నించిన ప్రతి సారీ తన కంటె ముందుగానే పని పూర్తి చేసుకొని మాయమైపోతున్నారు ఎవరో ఒకరు. ఇక తన ముఖం ముడుచుకొని వుండక తేటగా ఎందుకు కనిపిస్తుంది??

అంతకు ముందు రోజు ఆరగించిన రెండు ఎండు రొట్టెలు తప్ప ఇంత వరకు ఇంకేమీ తీసుకోలేదన్న సంగతి జ్ఞాపకం వచ్చేసరికి మరింత వికలమైపోయింది అతని మనస్సు.

చీకటి పడేలోపుగా ఏదో ఒకటి చేసి ఎంతో కొంత సంపాదించాలి... లేకపోతే ఆ రోజంతా పస్తు పడుకున్నట్లే అవుతుంది...

ఓటి డబ్బాలో గులకరాళ్ళు వేసి మ్రోగించినట్లు వికృత శబ్దాలు చేస్తూ ఒక లాండ్ రోవర్ వాన్ తన ఎదుటి నుంచి వెళ్ళి దూరంలో వున్న ఒక బార్ ముందు ఆగేసరికి అంతం అయిపోయాయి విట్టోరియో ఆలోచనలు.

అల్జీర్స్ పట్టణం చుట్టూ వున్న కొండల్ని గుట్టల్ని తిలకించి అలసిపోయిన శరీరాలతో సిటీలోకి వచ్చినట్లున్నారు ఆ వాన్‌లోని టూరిస్టులు. దాహం తీర్చుకోవటానికి బార్ లోకి వెళుతున్నారు గుంపులు గుంపులుగా.

పాంటుజేబులో వున్న హేండ్ కర్చీఫ్‌ని బయటకు తీసి జిడ్డు పట్టిన ముఖాన్ని నీట్‌గా తుడుచుకున్నాడు విట్టోరియో. చెదిరిపోయిన క్రాఫ్‌ని చేతులతోనే సరిచేసుకొని తను కూడా బయలుదేరాడు అటుకేసి.

ఎత్తుగా మందంగా కనిపించే పాంటు పాకెట్స్‌ని, కోటు జేబుల్ని కనుచివరల నుంచి గమనిస్తూ, లిక్కర్ కౌంటర్‌ని సమీపించే సరికి పూర్తి అయింది అతని సెలక్షన్.

నీలం రంగులో వున్న వులెన్ కోటునొకదాన్ని భుజం మీద వేసుకొని పట్టణం బయటవున్న కొండల్లో తను చూసిన ఒక పెద్ద గుహను గురించి ఉపన్యాసం యిస్తున్నాడు ఎత్తుగా లావుగా వున్న టూరిస్ట్ ఒకతను.

అతని కోటు జేబులో నుంచి కనుల విందుగా బయటికి కనిపిస్తున్న వాలెట్ మీదే దృష్టిని కేంద్రీకరించి మెల్లి మెల్లిగా అతని సమీపంలోకి పోయాడు విట్టోరియో.

కంటికి కనిపించనంత వేగంగా కదిలి ఆ వాలెట్ సమీపంలోకి వెళ్ళి, ఎందుకనో క్షణంలో పదోవంతు కాలం ఆగిపోయిందతని దక్షిణ హస్తం.

నలుపు రంగు పాంటు, గోల్డెన్ కలర్ చెక్స్ వున్న షర్టు ధరించి, ముఖం మీద వాలుతున్న ఉంగరాల జుట్టును ఎడమ చేత్తో వెనక్కి నెట్టుకుంటూ, ఆ భారీ ఆకారం ప్రక్కనే నిలబడి వున్నాడొక యువకుడు.

కౌంటర్‌ని నడుపుతున్న అటెండర్ అందించిన రమ్ గ్లాసును చేతిలోకి తీసుకుంటూ తలతిప్పి విట్టోరియో ముఖంలోకి చూశాడు.

కరెంట్ షాక్ కొట్టినట్లు వెనక్కి వచ్చేసింది వాలెట్ సమీపంలోకి వెళ్ళిన విట్టోరియో కుడిచేయి.

నూటరెండు డిగ్రీల ఛలిజ్వరం ఒక్కసారిగా వచ్చినట్లు తీవ్రంగా కంపించటం ప్రారంభించింది అతని శరీరం.

"పారిపో యూ బ్లడీ యిడియట్... పారిపో... ఇంకొక్క క్షణం ఇక్కడే వున్నావంటే కాలిపోతుంది నీ ఖర్మ... పారిపో" ... ఖంగు ఖంగు మంటున్న కంఠంతో తీవ్రమైన హెచ్చరికలు చేయటం మొదలు పెట్టింది అతని అంతరాత్మ.

రెండో ఆలోచన చేయలేదు విట్టోరియో.

అడుగు అడుగు చొప్పున అదీ కాజువల్‌గా వెనక్కి జరిగి, మెల్లిగా బయటికి వచ్చాడు బార్‌లో నుంచి. బయటికి వచ్చిన మరుక్షణం జాగ్రత్త లన్నిటినీ గాలికి వదిలేసి రాకెట్‌లా ప్రారంభించాడు పరుగు.

ఆ వీధి మధ్యలోనే కనిపించాడతనికి అంతకు ముందు వెక్కిరించి వెళ్ళిన స్నేహితుడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1420**

* * *

**Read other books of Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20**